
# మంచి మనసులు

-జి.జాన్ కెనడి

ఉగాది కథల పోటీలో ఎంపికైన కథ



తెల్లవారి చాలాసేపయింది. సూర్యకిరణాలు పచ్చని పచ్చికను మెల్లమెల్లగా హత్తుకుంటున్నాయి.

ఆరోజు ఆదివారం. నితిన్ ఇంటి పట్టునే వుంటాడు కాబట్టి, అతనికిష్టమైన ఉల్లిపకోడీలు చేసి, ఫ్లాస్క్ నిండా కాఫీ నింపి, అన్నీ టేబుల్‌మీద సర్ది, ప్రహరీ గోడ వారగా నాటిన గులాబీ చెట్టుకు నిన్ననే తొలిసారిగా పూచిన గులాబీని చూడడానికి బయటకొచ్చింది మాలతి.

జనవరి నెల తొలి రోజులు కావడాన అప్పటివరకు కురిసిన మంచులో పూర్తిగా తడిసి ముద్దయి, అందానికి అసలు సిసలు నిర్వచనంలా తళుకులీనుతున్న ఎర్రగులాబీని ముద్దుగా చూస్తూ కాస్త ముందుకు వంగింది మాలతి. సుమధుర పరిమళాల గులాబీకంటే ముందు కరకు ముళ్ళు గుచ్చుకుని "అబ్బా! భగవంతుడు ఇంత సున్నితమైన అందాన్ని ముళ్ళతో ఎందుకు జత చేసాడో!"అని స్వగతంగా అనుకుంటుండగా గేటు తెరిచిన చప్పుడయి తలెత్తి అటు చూసింది.

ఓ అరవయ్యేళ్ళ వయసుమళ్ళినావిడతోపాటు, ప్రాణం పోసుకున్న బాపు బొమ్మలావున్న ఓ ఇరవయ్యేళ్ళ యువతి లోపలికొస్తున్నారు. మాలతి వారికి ఎదురు నడిచి ఎవరన్నట్లు చూసింది.

"నా పేరు అనసూయమ్మ. ఈ అమ్మాయి మా మనవరాలు కిరణ. ఇంటర్ పాసయ్యింది. మీ మామగారి కుటుంబంతో మాకు చాలా పరిచయముందమ్మా. పన్నెండేళ్ళ క్రితం... వాళ్ళు ఈ ఇల్లు కొనుగోలు చేయక ముందు మాడపాటివారి వీధిలో మా ఇంట్లోనే కిరాయికుండేవారు. ఎంతో కలివిడి మనుషులు. అవసరాలలో పరస్పరం ఆదుకునేవాళ్ళం. నితిన్ మా కుటుంబమంటే చాలా అభిమానంగా వుండేవాడు. కిరణ చిన్నతనంలో ఎప్పుడూ మీ ఇంట్లోనే ఆడుకునేది. ఇప్పుడు మీ ఇంటి సమీపంలోకి అద్దెకు రావడం చాలా సంతోషంగా వుంది!" అంది తననితాను పరిచయం చేసుకుంటూ.

ముదురు నీలం రంగు అంచువున్న లేత ఆకుపచ్చ చేనేత చీర. నుదుట, పాపిటన ఎర్రటి కుంకుమ. అక్కడక్కడా నెరిసిన వెంట్రుకలు. మాటల్లో పెద్దరికం. భుజాల నిండా తప్పుకున్న పైట తెచ్చిన హుందాతనం. చూడగానే ఆమెమీద ఆరాధనాభావం కలిగింది మాలతికి.

ఇక కిరణ సంగతి సరేసరి. అచ్చమైన తెలుగుతనానికి స్వచ్ఛమైన చిరునామాలా వుంది. విచ్చిన మల్లెలాంటి నవ్వు. ఒద్దికగా ఒకటి రెండు మాటలు. కిరణ వంక ముచ్చటగా చూసి వారిని లోపలికాహ్వానించింది మాలతి.

★ ★ ★

అనసూయమ్మకు ఒక్కడే కొడుకు. ప్రైవేటు సంస్థలో చిరుద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో వ్యాధి బారిన పడి మృత్యువు ఒడిలోకి చేరాడు గురుమూర్తి. అది తట్టుకోలేని ఆయన భార్య కిరణను ఒంటరిని చేసి బలవంతంగా తనూ తనువును చాలించేసింది. అప్పటినుండి తాతయ్య, నానమ్మలే కిరణకు ఆసరా. గురుమూర్తి వైద్యంకోసమే ఉన్న ఒక్క ఇంటిమీదా అప్పులు చేసి, అవి వదిలించుకోడానికి ఇల్లు అమ్మేసి వీధినిపడిందాకుటుంబం.

ఇప్పుడు అనసూయమ్మ భర్త సీతారామయ్యగారు కూడా మంచాన పడ్డారు. పూలమ్మిన చోటనే కట్టెలమ్మి బతకలేక బతుకు తెరువుకోసం ఇక్కడికొచ్చారు.

పరిచయమయి పదిరోజులే అయినా ప్రతి మాటలోనూ తొణికిసలాడే మర్యాదవల్ల మాలతి ఎప్పుడూ అనసూయమ్మ కుటుంబం గురించే ఆలోచించేది. ఏమీ లేకపోయినా ఎంతో గుట్టుగా... హుందాగా సాగిపోయే ఆ కుటుంబాన్ని చూసి ఎంతో ముచ్చట పడేది. మాటలు కూడా అవునంటే అవుననో, కాదంటే కాదనో కొనసాగేవి తప్ప లేనిపోని ఆర్భాటాలకు తావుండేది కాదు.

"అందాల పూల చెట్టుకు ముళ్ళు పెట్టినట్టు... అందమైన మనసులకు కాసిని కష్టాలు, కాసిని కన్నీళ్ళు పెట్టి వినోదించడం భగవంతుడికి సరదా కాబోలు"అని, వారి గురించి ఆలోచించినప్పుడల్లా అనుకునేది మాలతి.

★ ★ ★

చూస్తూ చూస్తూ ఆరు నెలలు గడిచిపోయాయి. మాలతి, అనసూయమ్మ కుటుంబాల మధ్య రాకపోకలు బాగానే సాగుతున్నాయి.

ఆ రాత్రి భోజనాలయ్యాక "భగవంతుడు మంచి మనుషులకు కష్టాలెందుకు పెడతాడో!" అంది మాలతి సాలోచనగా.

దీర్ఘాలోచన ముద్రలోనున్న మాలతిని దగ్గరకు తీసుకుని "నాకు తెలియకుండా... నన్నడక్కుండా నీకన్ని కష్టాలు ఎప్పుడొచ్చాయోయ్. ఆ కష్టాల వెనక కన్నీరు కార్చావనుకో. ఆ నదిలో నేను ఈదలేను. నాకు ఈత కూడా రాదు. ఈ శ్రీవారివల్ల నీకేదన్నా అపకారం జరిగిందా. పొరపాటేదైనా జరిగితే చెప్పు. లెంపలేసుకుంటాను. లేదు లేదు. వంద... వందేం ఖర్మ, వేయి గుంజీళ్ళు తీస్తాను!" అన్నాడు నితిన్ మాలతి చుబుకాన్ని చిన్నగా తట్టి.

ఈలాంటి చిలిపి చేష్టలకు ప్రతిసారీ చిన్నపిల్లలా కౌగిలిలో చేరిపోయే మాలతి ముభావంగానే వుండిపోయింది. మాలతి పరిస్థితికి నితిల్ చలించిపోయాడు. ఆమె మనసులో ఏదో బాధ వుందని గ్రహించాడు. పసి పిల్లను పొదివి పట్టినట్లుగా పట్టుకుని "అసలేం జరిగిందో నువ్వె చెపితేనే కదోయ్ నాకూ తెలిసేది" అన్నాడు లాలనగా.

మెల్లగా నోరు విప్పింది మాలతి. "పాపం కిరణ పరిస్థితి చూస్తుంటే చాలా బాధగా వుందండీ!" అంది.

ఆ మాటలతో బిగ్గరగా నవ్వేశాడు నితిల్. "ఆ పిల్లకేవయ్యింది. చక్కగా తింటుంది. అక్కా అక్కా అంటూ బొంగరంలా నీ చుట్టూ తిరుగుతుంది. నువ్వు అడపాదడపా వాళ్ళకోసమే వండి మరీ పంపే వంటకాలు కిరణతో పాటు ఆ ముసలాళ్ళు కూడా లొట్టలేసుకుంటూ తిని కాస్త లావెక్కినట్లున్నారు కూడా ఈమధ్య!"అన్నాడు నితిన్.

నితిన్ మాటల్లోని వెటకారం భరించలేకపోయింది మాలతి. "తమరి హృదయంలో ఇంత వెటకారముందని ఇప్పుడే తెలిసింది. వృద్ధుల హృదయంలోని ఆవేదన తెలియాలంటే మనమూ వృద్ధులం కానక్కర లేదు.

తిన్నగా ఆలోచించే మనసుంటే చాలు. పాపం అనసూయమ్మగారు ఎప్పుడూ కిరణ భవిష్యత్తు గురించే తెగ ఆలోచిస్తున్నారు!" అంది కాస్తంత విసురుగానే.

నితిన్ కాస్త చల్లబడ్డాడు. "ఈ మానసిక విశ్లేషణ ఆపి అసలు సంగతేంటో చెప్పు. కొన్ని సంవత్సరాల క్రితమే ఆ కుటుంబం గురించి నాకు తెలుసు. బాగా బతికి చితికిపోయిన కుటుంబం. మేము ఈ ఇల్లు కొనేప్పుడు గురుమూర్తే మాకు కొంత డబ్బు సర్దుబాటు చేసాడు. ఇప్పుడు వాళ్ళు పడే కష్టాలు నేనూ నా రెండు కళ్ళతో చూస్తున్నాను. మనం మాత్రం ఏం చేస్తాము. ఆ కుటుంబంతో మనకున్న సాన్నిహిత్యం బట్టి మనకు చేతనైనంత సహాయం చేద్దాము. వారి ఆర్థిక స్థితిగతుల నుండి బయట పడడానికి, నా పలుకుబడితో కిరణకేదైనా ఉద్యోగం చూడమంటావా. లేక వాళ్ళు తయారుచేసే పచ్చళ్ళు తెలిసిన వారి దగ్గర పరిచయం చేయమంటావా. నీ మనసు నాకు తెలుసు. ఆ కుటుంబానికి నీవు ఏ సహాయం చేసినా నేనడ్డుచెప్పను!" అన్నాడు నితిన్ మాలతిని చల్లబరుస్తూ.

"ఉద్యోగం చేసినా, ఊళ్ళేలినా ఆడపిల్ల ఒక అయ్య చేతిలో పడాల్సిందేగా" అని స్వగతంగా అనుకున్న మాలతి ఆపై మరేమీ మాట్లాడలేదు. కానీ నితిన్ నోటి నుండి చివరిగా వచ్చిన మాటలు "మనకు చేతనైనంత సాయం చేద్దాం" అన్నవే ఎంతో స్వాంతనగా తోచి ఆ రాత్రి ప్రశాంతంగా నిద్రపోయింది మాలతి.

★ ★ ★

రెండున్నరేళ్ళ క్రితం...

పెళ్ళిచూపులకొచ్చిన నితిన్ ప్రవర్తనలోని నిజాయితీని ఇట్టే గ్రహించేసింది మాలతి. స్టేట్ గవర్నమెంట్‌లో ఉన్నతోద్యోగియైనా డాంబికం లేకుండా చాలా సాదాసీదాగా వున్నాయతని మాటలు. లంచాల జోలికి పోని నిజాయితీపరుడని తెలిసిన వారంతా పొగుడుతుంటే కించిత్ గర్వంగా కూడా ఫీలయ్యింది. కానీ... నితిన్ తల్లిదండ్రులు ఎంతో డబ్బు మనుషులు. కొడుకుకు ఖర్చుచేసినదంతా అమ్మాయి తరపు నుండి రాబట్టాలని వారి ఆశ.

కానీ నితిన్... కోరిన కట్నం ఇవ్వలేకపోయినా వేషభాషలలో పూర్తి సంప్రదాయబద్ధంగానున్న మాలతినే పెళ్ళి చేసుకుంటానని మొండికేయడంతో పెద్దలు దిగి రాక తప్పలేదు. పెద్దల సంగతి అటుంచితే... ఇప్పుడు తన మనసులోని ఆలోచనలను నితిన్ తిరస్కరించడన్న భరోసాతో మరునాడే అనసూయమ్మగారితో కిరణ వివాహం గురించి మాట్లాడాలనుకుంది మాలతి.

★ ★ ★

మాలతి తెచ్చిన ప్రస్తావన వింటూనే అనసూయమ్మ కళ్ళు విప్పార్చింది. ఇది కలా... నిజమా అన్న సందిగ్ధంలో పడిపోయింది. ఆమె కళ్ళు మాలతి వంక కృతజ్ఞతగా చూసాయి. "మా కిరణను మీకు తోటికోడలిగా స్వాగతిస్తానంటే ఈ జన్మకు ఇది గొప్ప వరమనుకుంటాను. తల్లిదండ్రులు లేని పిల్లని మాకున్నంతలోనే చాలా బాగా చూసుకున్నాం. మేము తినీ తినక, ఎంతో కష్టపడి దాని తిండీ బట్టకు ఏ లోటూ రానీయలేదు. అది చదువుకున్నంతవరకూ చదివించాం. అయితే...!" అని మధ్యలోనే ఆగిపోయింది అనసూయమ్మ.

"కట్నాలు, లాంఛనాల గురించేగా మీ భయం!"అంది మాలతి.

"అవునమ్మా, మీ మరిది బ్యాంక్ క్యాషియర్. మరో సంబంధమయితే లక్షల కట్నమొస్తుంది. మీతో మేము సరితూగలేము. ఎప్పుడో వున్న పరిచయాన్ని బంధుత్వంగా మార్చుకోవాలన్న ఆశ మాకు లేదు. అసలు మా సంబంధం మీ వాళ్ళు ఒప్పుకుంటారా అని నా అనుమానం. మా స్థితిగతులు చూస్తూ ప్రతిరోజు మీరు చేసుకున్న దాంట్లో మాకూ అంతో యింతో పంపుతున్నారు. ఇప్పటికే మేము మీకు రుణపడి వున్నాము. అంతకు మించి మీ నుండి మరేమీ కోరలేమమ్మా!" అంది అనసూయమ్మ కళ్ళు తుడుచుకుంటూ.

వెంటనే మాలతి కల్పించుకుంది. "ఆ విషయంలో మీరు దిగులు పడకండి. మీ రెండు కుటుంబాలు కలిసున్నప్పుడు కిరణను మా మరిది స్వరూప్‌కిచ్చి చేయాలని



"మీకు కట్నం కింద మేము ఇచ్చిన లక్ష రూపాయలు మీ అన్నావదినలే మా నానమ్మకిచ్చి మేమిచ్చినట్లుగా మీ వాళ్ళకిప్పించారు. పెళ్ళికయిన ఖర్చులన్నీ కూడా వాళ్ళే భరించారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన నన్ను కన్నవారికంటే కూడా ఎక్కువగా ఆదరించడమేగాకుండా, ఎవరూ చేయని ఇంత గొప్ప త్యాగం చేసిన వారి ఘనత నాతోనే సమాధి అయితే నేను వారి ప్రేమను హేళన చేసినట్లే. ఈ విషయం ఎవరితో చెప్పవద్దని వాళ్ళు మా దగ్గర మాట తీసుకున్నా... నిప్పు లాంటి ఈ నిజాన్ని దాచలేకపోయాను.

నవ్వులాటలలో అనుకునే వారని నితిన్ నాతో చెప్పాడు. దానిని మనం నిజం చేద్దాం. అన్ని సంగతులు నేను, నితిన్ చూసుకుంటాము!" అంది మాలతి ఎంతో నిశ్చయంగా. మాలతి స్వరంలోని నిక్కచ్చితనానికి తృప్తిగా తలాడించి వెళ్ళిపోయింది అనసూయమ్మ.

నెల రోజులు తిరక్కుండానే స్వరూప్, కిరణల వివాహం ఘనంగా జరిగిపోయింది.

★ ★ ★

ఆ రోజు తొలి రాత్రి.

గదిలోని అమరికలన్నీ ఘనంగా వున్నాయి. మత్తెక్కించే అగరు సువాసన. మల్లెజాజులు ఏకంగా చిలికే పరిమళాలు. కంచాల్లో స్వీట్లు, పళ్ళు. స్వరూప్ శరీరం సలసల మండిపోతోంది.

అప్పుడే... తడబడే అడుగులతో... చేతిలో పాల గ్లాసుతో... రతీరాణిలా గదిలోకొచ్చిన కిరణ భుజాల మీద ఆప్యాయంగా చేతులేసి మంచం వైపు నడిపించాడు స్వరూప్. అతని మనును తొలుస్తున్న తొలి వాంఛ. అసలైన కోరికలు.

కానీ... కిరణ మనసు మనసులో లేదు. తన వైపు నుండి మోసం జరిగిందన్న అపరాధ భావన ఆమె గుండెను తొలిచేయసాగింది. ఆమెను ఓరకంట గమనిస్తున్న స్వరూప్ ఇక ఆగలేకపోయాడు. కిరణను పొదిలి పట్టుకుని ముంగురులు మురిపెంగా సవరిస్తూ "ఏంటీ అదోలా వున్నావ్, ఆరోగ్యం బాగా లేదా!" అన్నాడు.

మౌనమే సమాధానమయిన కిరణ స్వరూప్ బాహువుల నుండి బలవంతంగా విడిపించుకుని, అసహనంగా... వెగటుగా దూరంగా నిలబడింది. స్థాణువైపోయాడు స్వరూప్. కోటి కోర్కెలతో కొలిమిలా వున్న అతని శరీరానికి కిరణ ప్రవర్తన చల్లని శరాఘాతంలా తగిలింది.

ఒక్క క్షణం ఆలోచించి "నాతో పెళ్ళి నీకు ఇష్టం లేదా!" అన్నాడు సూటిగా. సూటిగా అతని కళ్ళలోకి చూడలేక మౌనంగా తల దించుకుంది కిరణ. ఇక ఆపై సహించలేకపోయాడు స్వరూప్.

"మౌనం అర్ధాంగీకారమా. ఊ. చెప్పు. ఎవరినైనా ప్రేమించావా. మరి ఈ పెళ్ళికెందుకొప్పుకున్నావ్. లక్షలకు లక్షలు కట్నంకాదని కేవలం మా అన్నావదినల మీదున్న గౌరవంతోనే ఈ పెళ్ళికి సిద్ధపడ్డాను. నీ ప్రేమ గురించి మా అన్నావదినలకు తెలిసీ కూడా మీతో చేరి ఇంత నాటకమాడారా. అందుకేనా ఈ పెళ్ళికి ఇంత హడావిడి ఏర్పాట్లుచేసారు. ఇంతకాలం నేను ఎంతో గౌరవించిన వారి గురించి ఇప్పుడు నేనేమనుకోవాలి. తనువిక్కడ. మనసెక్కడో వున్న నీతో కలిసి వుండడం నావల్ల కాదు!" అన్నాడు స్వరూప్ ఎంతో విసురుగా.

అతని మాటలతో చిన్న పిల్లలా వెక్కెక్కి ఏడ్చేసింది కిరణ. "ఇక చాల్లే ఈ నాటకాలు. మోసగించడానికి మీకు నేనే దొరికానా!" అంటూ విసురుగా తలుపు తీసుకుని బయిటికెళుతున్న స్వరూప్‌కు అడ్డుగా నిలబడింది కిరణ.

ఆమె కళ్ళముందు నితిన్, మాలతిలు కదలాడుతుండగా... ఇక వుండబట్టలేక "మీ ప్రక్కన ఊహించుకోడానికైనా ఏమాత్రం అర్హత లేని నాకు, మీ భార్యగా బిక్ష పెట్టిన మహామనుషులు మాలతి, నితిన్‌గార్లు నిజంగా దేవతలు!" అంది వలవల ఏడుస్తూ.

అయోమయంగా చూసాడు స్వరూప్ ఏమీ అర్థంకానట్టు.

"మీకు కట్నం కింద మేము ఇచ్చిన లక్ష రూపాయలు మీ అన్నావదినలే మా నానమ్మకిచ్చి మేమిచ్చినట్లుగా మీ వాళ్ళకిప్పించారు. పెళ్ళికయిన ఖర్చులన్నీ కూడా వాళ్ళే భరించారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన నన్ను కన్నవారికంటే కూడా ఎక్కువగా ఆదరించడమేగాకుండా, ఎవరూ చేయని ఇంత గొప్ప త్యాగం చేసిన వారి ఘనత నాతోనే సమాధి అయితే నేను వారి ప్రేమను హేళన చేసినట్లే. ఈ విషయం ఎవరితో చెప్పవద్దని వాళ్ళు మా దగ్గర మాట తీసుకున్నా... నిప్పు లాంటి ఈ నిజాన్ని దాచలేకపోయాను. అందుకే జరిగింది మీతో చెప్పేశాను. మీకు నామీద... నా పేదరికం మీదా... నా అసహాయత మీద అసహ్యమనిపిస్తే నన్నేదన్నా అనండి. చేయండి. భరిస్తాను. కానీ మంచి మనసున్న మీ వాళ్ళను శంకించి పాపం మూటకట్టుకోకండి!" అని అంటూనే స్వరూప్ కాళ్ళమీద పడిపోయింది కిరణ.

కిరణ నోటి నుండి వెలువడిన మాటలకు స్థాణువైపోయాడు స్వరూప్. మనసును మెలి తిప్పే బాధ. ఆ బాధ లోనుండి తన్నుకొస్తున్న సక్రమమైన ఆలోచనలు.

అందరూ సమాజం గురించి మాట్లాడతారు. కానీ... చేతలు శూన్యం. స్వలాభాపేక్షతో నిండా మునిగిపోయిన సమాజాన్ని ఒకే ఒక్క మంచి మనిషి మార్చలేకపోవచ్చు. (మిగతా 27వ పేజీలో)

# సైన్స్ క్రేజ్


-సి.వి.సర్వేశ్వర శర్మ

## ధ్రువ ప్రాంతంలో అంత చలిని పెంగ్విన్‌లు ఎలా భరించగల్గుతున్నాయి?

ధ్రువ ప్రాంతంలో విపరీతమైన చలిని తట్టుకుని పెంగ్విన్ పక్షులు ఎలా జీవించగల్గుతున్నాయని అనుమానం కల్గుతూ ఉంటుంది. సీలు జంతువులు కూడా ఇలాగే బతుకుతున్నాయి. సీలు జంతువులు పిల్లలకు పాలిచ్చే జంతువులు. పెంగ్విన్‌లు పక్షులు.

ఈ రెండూ కూడా అతి శీతల పరిస్థితులు తట్టుకుని జీవించడానికి అలవాటుపడ్డాయి. నీటిలో కూడా ఇవి జీవించగలవు. ఈ రెండూ కూడా హోమియో థర్మ్స్. అంటే ఇవి తమ శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుకోగలవు.

మన వాడుక భాషలో చెప్పుకోవాలంటే ఇవి వేడి రక్తపు జంతువులు. ప్రకృతి ఇవి తమను తాము రక్షించుకునేందుకు సౌకర్యాలు సమకూర్చింది. అంటార్కిటికాలో పెంగ్విన్ పక్షులు నివసిస్తూ ఉంటాయి. ఇవి చాలా తెలివైనవి ఏ పనినైనా ఎంతో ప్రతిభావంతంగా చేయగల్గుతాయి.



సీల్సు విషయంలో వాటి శరీరాన్ని చలినుండి తట్టుకునేందుకు వీలుగా వాటి చర్మం లోపల దాదాపు ఎనిమిది సెంటీమీటర్ల మందాన్ని కొవ్వు పొర ఉంటుంది. ఈ పొర బయట వాతావరణపు చల్లదనం సీలు జంతువు శరీరానికి తగలకుండా ఇన్సులేటర్‌గా కాపాడుతుంది. ఈ కొవ్వు పొరను బ్లబ్బర్ అంటారు. దీనికితోడుగా దాని శరీర మెకానిజం చలి తగలకుండా రక్షిస్తుంది. దాని చర్మం, తెడ్డుమాదిరి దానిలోని రక్తనాళాల నెట్‌వర్కు సీల్‌కు ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ శరీర ఉపరితలం వేడెక్కేందుకు శరీరంలోని ఉష్ణాన్ని వినియోగించి వృథాచేయడం జరుగదు.

శరీర ఉపరితలం ఉష్ణోగ్రత 2 డిగ్రీల సెలిసియస్ వద్ద వున్నా శరీరం లోపలి ఉష్ణోగ్రత సౌకర్యంగా 37 డిగ్రీల సెలిసియస్ వద్ద ఉంటుంది. పెంగ్విన్స్ విషయంలో ఇటువంటి రక్షణ వాటికి ఉండే ఈకలు, శరీర నిర్మాణం, వర్తులాకారంగా ఉండే పొట్టి మెడ వంటి వాటివల్ల లభిస్తుంది.

పెంగ్విన్ పక్షుల శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటూ బయట చలికి లొంగని విధంగా ఉంటుంది. దీని శరీరంలో ఉండే హెచ్చు మెటబాలిక్ రేటు కూడా దాని శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా కాపాడుతుంది. చలి లేదా తక్కువ ఉష్ణోగ్రతలు వీటి శరీరాలను ఏమీ చేయలేవు. పెంగ్విన్ అంటార్కిటికా చుట్టూవున్న సముద్రంలో పిల్లల్ని కంటుంది. నేలకోసం ప్రయత్నించదు. కనీసం అది గూడు కూడా నిర్మించుకోదు. మగ పెంగ్విన్ గుడ్డును పొదుగుతుంది. అది తన కాలిపైన గుడ్డును ఉంచుతుంది. కాలి ఉపరి భాగాన్ని దాని దళసరి చర్మపు పొర మూస్తుంది. గుడ్డును ఈ పొర కింద ఉంచుకుంటుంది.

గుడ్డు పొదగడానికి కావలసిన ఉష్ణోగ్రత దాని శరీరంలోని ద్రవాలనుండి అందుతుంది. బయట ఉష్ణోగ్రత మైనస్ నలభైఅయిదు డిగ్రీల సెలిసియస్ వున్నా, కాలి చర్మం పొరల్లో ఉష్ణోగ్రత ముప్ఫయిఏడు డిగ్రీల సెలిసియస్ ఉంటుంది. ఐగుడ్డు పిల్లగా తయారవగానే తల్లి, తండ్రి దాని మంచిచెడ్డలు చూస్తాయి. వీటికి 5నుండి 10రోజులు వయసు వచ్చేసరికి అవి స్వతంత్రంగా బ్రతకగల్గుతాయి. రెండేళ్ళు వయసు వస్తే పెంగ్విన్‌లు గుడ్లు పెట్టే శక్తిని పొందుతాయి.

మగ పెంగ్విన్ ఎంత గుంపు పెంగ్విన్‌లలోవున్నా దాని స్వరాన్ని బట్టి ఆడ పెంగ్విన్ తన మగ పెంగ్విన్‌ను గుర్తించగలదు. పెంగ్విన్ పిల్లలు కూడా తమ తల్లిదండ్రుల స్వరాన్ని గుర్తుపట్టగలవు. ★

పెంగ్విన్ పక్షుల శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటూ బయట చలికి లొంగని విధంగా ఉంటుంది. దీని శరీరంలో ఉండే హెచ్చు మెటబాలిక్ రేటు కూడా దాని శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా కాపాడుతుంది. చలి లేదా తక్కువ ఉష్ణోగ్రతలు వీటి శరీరాలను ఏమీ చేయలేవు. పెంగ్విన్ అంటార్కిటికా చుట్టూవున్న సముద్రంలో పిల్లల్ని కంటుంది. నేలకోసం ప్రయత్నించదు. కనీసం అది గూడు కూడా నిర్మించుకోదు. మగ పెంగ్విన్ గుడ్డును పొదుగుతుంది.

---

*(9వ పేజీ తరువాయి)*

కానీ మూర్ఖభావాలతో... ఆశ అనే విషం నరనరాన ప్రవహించే నరరూప రాక్షసుల వంటి మనుషుల మధ్య... విషానికి విరుగుడు లాంటి సుసంపన్న భావాలు కల ఈలాంటి మంచి మనుషులు ఎందరుంటారు? అటువంటి వారిని తట్టి ప్రోత్సహించేవారు కూడా కావాలి. అప్పుడే సమాజం అంతోయింతో బాగుంటుంది.

స్వరూప్ ఆలోచనలు భారంగా సాగిపోతున్నాయి. చిన్న పిల్లలా కిరణ వెక్కెక్కి ఏడుస్తూనే వుంది. కాలం కరుగుతూనే వుంది.

కిరణలో నిజాయితీ వుంది కాబట్టే మంచి మనుషుల సహృదయం సమాధి కాకుండా తనకూ తెలిపింది. మరి ఆమె, స్వార్థపరురాలయితే...! మరో అసమాన త్యాగం కాలగర్భంలో కలిసిపోయేది కదా. ఎదుటివారి నుండి సహాయం పొందడం గొప్ప సంగతికాకపోవచ్చు. కానీ సహాయం చేసినవారి పట్ల స్వచ్ఛమైన కృతజ్ఞత కలిగి వుండడమే సిసలైన మానవీయత. నిజాన్ని నిర్భయంగా చెప్పిన కిరణ నిజాయితీ ఈ కోణంలోనే వుంది.

మనసులు కుంచించుకు పోతే మనుషుల మధ్య ఎన్నో అగాధాలు. మనసులు విశాలమైతే అగాధాలు కూడా సరళమార్గాలుగా ఎదుట నిలుస్తాయి. కిరణ విషయంలో... ఆమె కుటుంబ పరిస్థితులు తన చెవిలో విని కూడా కట్నం దగ్గర తాను జగమొండిగా ప్రవర్తించినందుకు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నాడు స్వరూప్.

ఆదర్శ వివాహాలు చేసుకొమ్మని చెప్పేవారు కూడా తమ వరకొచ్చేసరికి ఆశపోతుల్లా మారిపోతున్న ఈ రోజుల్లో మా అన్నావదినల వంటి మహోన్నతులెందరు? వారిలోని ఆదర్శాన్ని సజీవం చేయడం మాత్రమే కాదు. ఎదుటివారి ధన దాహాన్ని కూడా తను అసమాన త్యాగ నిరతితో తీర్చిన అన్నావదినల కష్టార్జితం తన ప్రక్కలో కోరలు సాచిన విష సర్పం వంటిదనే సత్యాన్ని గ్రహించిన స్వరూప్ తెల్లవారగానే ఆ డబ్బును వారి దగ్గరికే చేర్చి ఆదర్శమనే మాటను తానూ మరింత ఊపిరిలూదాలని నిర్ణయించుకుని కిరణను పైకి లేపి ప్రేమగా హత్తుకున్నాడు.

ఇప్పుడు కడిగిన ముత్యంలాగా వుంది స్వరూప్ మనసు. ముళ్ళతో నిండిన చెట్టుకు అందమైన గులాబీలు పూయించిన దేవుడు... కరకు మనసు నుండి కన్నీరునూ ఒలికించగలడన్న సజీవ సత్యం స్వరూప్ ఆలోచనల ద్వారా రుజువవుతుండగా... వికసించిన స్వరూప్ మనసు వెదజల్లే సువాసనల ముందు గదిలోకి పరిమళాలు వెల తెల పోతుండగా... కిరణ అతని చేతులలో వాలిపోయింది పసిపాపలా... ★